**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, మార్చి 29, 2026 | పేజీలు : 6

# మార్చిలోనే భగభగ





- భగ్గుమంటున్న భానుడు
- మార్చి లోనే మండుతున్న ఎండలు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- ప్రాజెక్టులకు నోచుకోని కామారెడ్డి జిల్లా
- సంక్షోభంలో వ్యవసాయం
- వ్యవసాయేతర కూలీలకు ఉపాధి కరువు
- ఆరంభంలోనే తాగునీటి సాగునీటి కష్టాలు ప్రారంభం

**కామారెడ్డి (ఆర్ సి)మార్చ్ 28 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా వ్యవసాయ రంగానికి పెట్టింది పేరు. మార్కెటింగ్ రంగంలో ముందుండే కామారెడ్డి నేడు వేసవి తాపంతో ఉక్కిరిబిక్కిరి అవుతుంది. వేసవి ఆరంభంలోనే నీటి ఇక్కట్లు మొదలై, పట్టణ ప్రాంతం తో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో సైతం తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గతంతో పోలిస్తే ప్రస్తుత వేసే ఎండలు జోరందుకోవడంతో వ్యవసాయ బావుల వద్ద నీరు అడుగంటి పోతున్నాయి. దీంతో వ్యవసాయంపై ఆధారపడ్డ గ్రామీణ రైతుల జీవితాలు అస్తవ్యస్తం అయ్యేలా ఉన్నాయి. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. కామారెడ్డి లో కూడా ఒక చిన్న ప్రాజెక్టును నిర్మించి ఉంటే ప్రస్తుత రైతులకు ఈ దుస్థితి పట్టేది కాదని వ్యవసాయ రంగ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను ప్రభుత్వం గ్రహించి రైతులకు తాగు సాగునీటి అవసరాలను తీర్చకపోతే కామారెడ్డిని కరువు జిల్లాగా ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల హెచ్చరిక. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతు ఆవేదనను గుర్తించి భవిష్యత్ తరాల కోసం ప్రాజెక్టు నిర్మాణాన్ని గురించి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విజయవంతంగా జాతీయ లోక్ అదాలత్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 28. (ప్రజాజ్యోతి)** జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ప్రారంభ సమావేశం కామారెడ్డి ప్రధాన జిల్లా న్యాయమూర్తి కోర్టు హాల్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.చి.వి. ఆర్. ఆర్. వరప్రసాద్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ వివాదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించేందుకు ఉత్తమ వేదికగా నిలుస్తాయని, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో ఇవి అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా, ఆయన లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం, 1987 (1995లో అమల్లోకి వచ్చినది) ప్రాముఖ్యతను వివరించి, మహాత్మా గాంధీ సిద్ధాంతాల

-మిగతా 2లో..

## హనుమాన్ జయంతి నేపథ్యంలో

# నిషేధాజ్ఞలు జారీ

## శాంతిభద్రతల కోసం పోలీస్ కమిషనర్ ఆదేశాలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 28 (ప్రజా జ్యోతి)** రాబోయే హనుమాన్ జయంతి పండుగను పురస్కరించుకుని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. శాంతిభద్రతలను పరిరక్షించేందుకు గాను కమిషనరేట్ పరిధిలో పరిస్థితిని సమగ్రంగా సమీక్షించిన అనంతరం, పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., అదనపు జిల్లా మేజిస్ట్రేట్ హోదాలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను జారీ చేశారు.

-మిగతా 2లో..



# విజయవంతంగా జాతీయ లోక్ అదాలత్

ఆధారంగా లోక్ అదాలత్ ఏర్పాటయ్యాయని తెలిపారు. న్యాయ వ్యవస్థపై ఉన్న భారం తగ్గించడంలో , సామాజిక సామరస్యాన్ని పెంపొందించడంలో లోక్ అదాలత్ లు ముఖ్యమైన సాధనమని అన్నారు.

ప్రధాన జిల్లా న్యాయమూర్తి ు చైర్మన్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి మార్గదర్శకత్వంలో శనివారం జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించబడింది. కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద , ఎల్లారెడ్డి కేంద్రాలలో మొత్తం 8 లోక్ అదాలత్ బెంచ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ లోక్ అదాలత్‌లో సివిల్ వివాదాలు, రాజీ చేసుకునే క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, భూ వివాదాలు, ప్రామిసరీ నోట్ కేసులు, ఆస్తి వివాదాలు, కార్మిక సమస్యలు, ప్రీ-లిటిగేషన్ కేసులు విస్తృతంగా పరిష్కరించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, లోక్ అదాలత్ రెండు పక్షాలకు లాభదాయకమైన ("విన్-విన్") పరిష్కారం అందిస్తాయని, దీని ద్వారా సమయం, ధనం , మానసిక ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ బంధువులు, స్నేహితులకు కూడా లోక్ అదాలత్ విధానం గురించి అవగాహన కల్పించాలని కోరారు.అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో ప్రీ-సిట్టింగ్ చర్చలు , మధ్యవర్తిత్వం (మేడియేషన్) ద్వారా వివాదాలు పరిష్కరించబడుతున్నాయని, ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి టి. నాగరాణి సభకు స్వాగతం పలికి, లోక్ అదాలత్ ల ద్వారా ప్రజలకు అందుతున్న ఉచిత న్యాయ సేవల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు, ప్రభుత్వ శాఖలు అందించిన సహకారం కీలక పాత్ర పోషించింది. లోక్ అదాలత్‌లో రాజీకి వచ్చిన పక్షాలకు సెటిల్‌మెంట్ ఆర్డర్లు వెంటనే అందజేయబడినాయి.

ఈ కార్యక్రమంలో డా. సుమలత (సీనియర్ సివిల్ జడ్జి), కె. సుధాకర్ (ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి), బి. దీక్ష (మొబైల్ మేజిస్ట్రేట్), చంద్రశేఖర్ (సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్), బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నందా రమేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్ గౌడ్, ఎ.పి.పి.ఓ. రాజిని, సభ్యులు సిద్ధా రాములు, శంకర్ రెడ్డి, శివరాత్రి ప్రతాప్, శ్రవణ్ గౌడ్, సలీమ్, శబానా బేగం, జగన్నాథం, శ్రీధర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంథ్య నాయక్, సూపరింటెండెంట్లు భుజంగరావు, వెంకట్ రెడ్డి, చంద్రసేన్ రెడ్డి, ఖాన్, శ్రవణ్, పరా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి అన్ని వర్గాల ప్రజలు లోక్ అదాలత్ లను వినియోగించుకొని త్వరిత, తక్కువ ఖర్చుతో కూడిన, శాశ్వత, స్నేహపూర్వక న్యాయ పరిష్కారాన్ని పొందాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమం విజయవంతానికి తోడ్పడిన అన్ని భాగస్వాములకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

# హనుమాన్ జయంతి నేపథ్యంలో నిషేధాజ్ఞలు జారీ

ఈ నిషేధాజ్ఞలు మార్చి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు అమలులో ఉంటాయని తెలిపారు.

జారీ చేసిన ముఖ్య ఆంక్షలు ఇవి:

అనుమతి లేకుండా ఎటువంటి బహిరంగ సమావేశాలు నిర్వహించరాదు.మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు నిషేధం.మండే పదార్థాలు లేదా ప్రమాదకర వస్తువులు తీసుకువెళ్లడం నిషేధం.బహిరంగ ప్రదేశాల్లో మద్యం, మత్తు పదార్థాల వినియోగంపై పూర్తి నిషేధం.టపాకాయలు కాల్చడం, అధిక శబ్దంతో డీజే సౌండ్లు వినియోగించడం నిషేధం.

బైక్ ర్యాలీలు, మార్పిడి సైలెన్సర్లతో శబ్దం చేసే వాహనాల వినియోగం నిషేధం.డ్రోన్ల వినియోగం (జనసాంద్రత ప్రాంతాల్లో) నిషేధం.

ఇతర వర్గాలను కించపరిచే ఫ్లెక్సీలు, బ్యానర్లు ప్రదర్శించడం నిషేధం.

మినహాయింపులు:

విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, మిలిటరీ/పారా మిలిటరీ సిబ్బంది, హోం గార్డులకు ఈ ఆదేశాల నుంచి మినహాయింపు ఉంది.

ఈ ఉత్తర్వులను ఉల్లంఘించే వారిపై బీఎన్ఎస్ సెక్షన్ 223తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తమ పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలను పోలీసులు కోరారు.

# సిరికొండలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు





ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం : డీఎంహెచ్ఓ రాజశ్రీ

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 28 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతికి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా శనివారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.

ఈ శిబిరాన్ని నిజామాబాద్ జిల్లా డీఎంహెచ్ఓ రాజశ్రీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. క్యాన్సర్ లక్షణాలు, దంత సమస్యలు, కంటి వ్యాధులు వంటి అంశాలపై నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని ప్రజలను ఆమె కోరారు.

ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, దంత వైద్యులు, కంటి వైద్యులు, పిల్లల వైద్యులు, కీళ్ల మోకాళ్ల నిపుణులు తదితర విభాగాల వైద్యులు సేవలు అందించారు.కార్యక్రమంలో సిరికొండ వైద్యాధికారి డాక్టర్ అరవింద, ఉప సర్పంచ్ జరుపుల గోవిందు, గ్రామ ప్రతినిధులు శోభన్, మొట్టల రామ్, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రావుట్లలో చలివేంద్రం ప్రారంభం

**ఎండల తీవ్రతకు ముందస్తు చర్యలు -- సర్పంచ్ రాజ్‌కుమార్**



**నిజామాబాద్ రూరల్ : మార్చి, 28 (ప్రజా జ్యోతి)**

ఎండలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం సర్పంచ్ రాజ్‌కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రామంలో ముఖ్య ప్రదేశాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అలాగే స్మశాన వాటిక వద్ద స్నానపు గదుల నిర్మాణ పనులు, పశువుల కోసం నీటి తొట్టె ఏర్పాటుకు సంబంధించిన పనులను కూడా ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సెక్రటరీ కిషన్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# సిరికొండలో పీఏసీఎస్ మహాజనసభ సమావేశం

**-రైతుల సమస్యలపై చర్చ**

**- త్వరలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : చైర్మన్ లావణ్య**

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 28 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో మహాజనసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీఏసీ చైర్మన్ శ్రీమతి లావణ్య అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా సంఘం సెక్రటరీ మొట్టల గిరిరాజ్ అక్టోబర్ 1, 2025 నుంచి మార్చి 27, 2026 వరకు జరిగిన ఆదాయం-వ్యయ వివరాలను సభలో చదివి వినిపించారు. అనంతరం రైతులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.సభలో రైతులు యూరియా ఎరువు కొరతపై చైర్మన్‌ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన లావణ్య, సొసైటీ అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, ఎక్కడా కొరత లేదని తెలిపారు.

అలాగే వడ్ల కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలని రైతులు విజ్ఞప్తి చేయగా, వారి అభ్యర్థన మేరకు త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ మొట్టల గిరి, లెనిన్ గంగోలి, రైతులు ఎదురు గట్ల రామస్వామి, మగ్గిడి రామ్ రెడ్డి, కనుగొందుల రాములు, కుమ్మరి రాజన్న, అన్నెల దేవి చిన్న రాజన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నరాల సంతోష్ రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**కామారెడ్డి, రూరల్ మార్చి 28 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన నరాల సంతోష్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా రూ. 49,500 చెక్కును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమం కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, చిట్కూరి అశోక్ కలిసి సంతోష్ రెడ్డికి చెక్కును అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నరాల సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేయడంపై ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి సహాయ కార్యక్రమాలు



అవసరమైన వారికి మరింత ధైర్యం ఇస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో ఐక్యతతో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

# గాంధారిలో కుస్తీ పోటీలు హోరాహోరీ





### ఢిల్లీ అమ్మాయి విజయం.. ముంబై అబ్బాయి పరాజయం

**గాంధారి, మార్చి 28(ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పోటీలను ఆసక్తిగా వీక్షించారు. జిల్లా నలుమూలలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, ముంబై ప్రాంతాల నుంచి మల్లయోధులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ?500 నుంచి ?2,500 వరకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించగా, చివరగా 3 తులాల బంగారం, 2 వెండి కడెం బహుమతులతో ప్రధాన పోటీ నిర్వహించారు. మొత్తం సుమారు ?80 వేల విలువైన బహుమతులు అందజేశారు. ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఢిల్లీకి చెందిన మల్లయోధురాలు బల్జిత్ కౌర్, ముంబైకి చెందిన డెవిల్ మధ్య జరిగిన పోరు ప్రేక్షకులను కట్టిపడేసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలో బల్జిత్ కౌర్ విజయం సాధించగా, హర్షధ్వానాలు వెల్లువెత్తాయి. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యుడు తానాజీ రావు, సర్పంచ్ మమ్మాయి రేణుక-సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పత్తి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. కుస్తీ పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ఉత్సాహాన్ని పెంచుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు.

# వైద్యుడి పై చేతివాటం

**– వైద్యుడి పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి**

**– వాసవి క్లబ్ గ్రేటర్ ఆర్యవైశ్య సభ్యులు**

**కామారెడ్డి (ఆర్ సి), మార్చ్ 28 (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లాలో శనివారం వాసవి క్లబ్ గ్రేటర్ ఆర్యవైశ్య మహాసభ ప్రక్షాళన కమిటీ ఆధ్వర్యంలో, గురువారం రోజు నిర్మల్ లో డాక్టర్ సంతోష్ రాజ పైన ఎంఐఎం ముస్లింల దాడిని ఖండించారు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ పక్షాన బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఆర్యవైశ్య సమాజం తరఫున ఈ దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. తక్షణ చర్యలు తీసుకొని ఎడల వాసవి క్లబ్ యావత్తు ఆర్యవైశ్య సమాజమైక్యంగా ఉండి బాధితునికి అండగా నిలుస్తూ, తెలంగాణ రాష్ట్రం అంతటా నిరసన జ్వాలలు రగులుతాయని పిలుపునివ్వడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం తరఫున నిలబడిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి ఆర్యవైశ్య సంఘం తరఫున ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ కామారెడ్డి కన్వీనర్ మోటూరి శ్రీకాంత్ గుప్తా, జోనల్ చైర్మన్ గరిపల్లి శ్రీధర్ గుప్తా, కాలభైరవ స్వామి ఆలయ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, కామారెడ్డి క్లబ్ అధ్యక్షులు చింతూరు శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి తాటిపల్లి సునీల్ గుప్తా, కోశాధికారి తోట శ్రీనివాస్ గుప్తా, కూర శ్రీనివాస్ గుప్తా, గౌరిశెట్టి గునేందర్ గుప్తా, ఆదిమూలం శశిందర్ గుప్తా తదితరులు పాల్గొనడం జరిగింది.

### తైబజార్ వేలం పూర్తి -- 9 మంది వ్యాపారుల పోటీ

రాజంపేట మార్చి 28 (ప్రజా జ్యోతి)
రాజంపేట గ్రామ పంచాయతీ తైబజార్ వేలంపాట విజయవంతంగా పూర్తి అయినట్లు గ్రామ సచివాలయ కార్యదర్శి అశోక్ కుమార్ తెలిపారు. శనివారం గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేలంపాటలో మొత్తం 9 మంది వ్యాపారులు పాల్గొని పోటీపడ్డారు. గ్రామానికి చెందిన మ్యాకల నర్సింలు రూ.2,23,000లకు తైబజార్ హక్కులను దక్కించుకున్నారు. ఏడాది పాటు తైబజార్ వసూళ్లు చేసుకునే హక్కు వారికి లభించిందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, ఎంపీఓ ఇమాముద్దీన్, గ్రామ సచివాలయ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గిరిజన సంఘం జిల్లా ద్వితీయ మహాసభను విజయవంతం చేయండి




**కామారెడ్డి ప్రతినిధి మార్చి 28. (ప్రజాజ్యోతి)**
గిరిజన సంఘం పాల్వంచ మండల అధ్యక్షులు. కిషన్ నాయక్ పిలుపునిచ్చారు.. వారు మాట్లాడుతూ ఈనెల 30న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న గిరిజన సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు ఈ మహాసభలో గత మూడేళ్ల కాలంలో జరిగినటువంటి కార్యచరణను చర్చించుకుని రాబోయే కాలంలో గిరిజనుల హక్కుల కోసం గిరిజన మహిళలు హక్కుల కోసం యువజనుల హక్కుల కోసం ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా చర్చోప చర్చలు జరిపి గిరిజనులు అభివృద్ధి అయ్యేవిధంగా పోరాటపటిమాలను రూపొంది చట్టం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సోనాబాయి దేవేందర్ లక్ష్మి రాజి తదితరులు పాల్గొన్నారు

### మూడో విడతతో వార్డు సభ్యుల శిక్షణ పూర్తి



**గాంధారి, మార్చి 28 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని 45 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగిసింది. మూడు విడతలుగా నిర్వహించిన ఈ శిక్షణ శిబిరం శనివారం మూడవ బ్యాచ్‌తో పూర్తయింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీఓలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి పనుల నిర్వహణ, బాధ్యతలు, పరిపాలనా విధానాలపై వారికి అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమం ద్వారా వార్డు సభ్యులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగలరని అధికారులు పేర్కొన్నారు.

# కేజీబీవీ హాస్టల్ లో వైద్య శిబిరం

**రామారెడ్డి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలంలోని కేజీవీబీ హాస్టల్‌ను పీహెచ్‌సీ రామారెడ్డి వైద్యాధికారి డా. ఎం. సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. నివాస పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి, పరిశుభ్రత పై దృష్టి పెట్టాలని సూచించారు. డైనింగ్ హాల్ మరియు వంటగది పరిశుభ్రంగా ఉంచాలని కిచెన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో ఉన్న సుమారు 5 మంది విద్యార్థులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ చైతన్య ఆయుష్ మెడికల్ ఆఫీసర్, స్కూల్ ప్రిన్సిపాల్ వనిత ఉన్నారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామికి పట్టాభిషేకం



రామారెడ్డి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి గరుడసేవపై, రాజరాజేశ్వర స్వామి నరణంది సేవ పై ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తులకు దర్శనమిచ్చే విధంగా ఘనంగా ఊరేగింపు నిర్వహిస్తారు.

సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం...!
శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేకం అనేది రామాయణంలో అత్యంత మంగళకరమైన మరియు కీలకమైన ఘట్టం. 14 ఏళ్ల వనవాసం, రావణ సంహారం తర్వాత రాముడు అయోధ్యకు తిరిగి వచ్చి పట్టాభిషిక్తుడైన వైనం ధర్మ విజయానికి చిహ్నం.
?ఈ అద్భుత ఘట్టం అని చెప్పవచ్చు. ?పట్టాభిషేకం కేవలం ఒక రాజ్యాధికార మార్పిడి మాత్రమే కాదు, అది రామరాజ్య స్థాపనకు నాంది. అయోధ్య నగరంలో వశిష్ఠ మహర్షి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం ఆ పూర్వకాలంలో జరిగింది. ?పవిత్ర జలాలు హనుమంతుడు, జాంబవంతుడు మరియు ఇతర వానర వీరులు సప్త సముద్రాల నుండి, పుణ్య నదుల నుండి పవిత్ర జలాలను లతో రత్నఖచితమైన సింహాసనంపై సీతాదేవితో కలిసి శ్రీరాముడు కొలువుదీరాడు, భరతుడు రాముడికి పాదుకలు అప్పగించి, రాజ్యాన్ని తిరిగి అప్పగించాడు.
లక్ష్మణ, శత్రుఘ్నులు చామరాలు వీస్తూ సేవలు చేశారు. అని పురాణాలు ఇతిహాసాలు తెలుపుతున్నాయి. హనుమంతుడు భక్తితో స్వామి పాదాల చెంత
ఆధ్యాత్మిక ప్రాముఖ్యత
శ్రీరామ పట్టాభిషేక ఘట్టాన్ని చదవడం లేదా వినడం వల్ల శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం.



"రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే ।
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః"
?శ్రీరామ పట్టాభిషేక చిత్రపటాన్ని ఇంట్లో ఉంచుకోవడం వల్ల కుటుంబంలో ఐక్యత, శాంతి మరియు సంపద కలుగుతాయని పెద్దలు చెబుతుంటారు.

ఈ యొక్క కార్యాన్ని...!

ప్రతి సంవత్సరం యధావిధిగా ఆలయంలో స్వామివారికి శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణాన్ని నిర్వహించి తదుపరి కార్యాక్రమాలను నిర్వహించడం ఆలవాయితీ అయితే ఈ సంవత్సరం కొత్తగా భక్తుల కోరిక మేరకు ఆలయ కమిటీ వారు శ్రీ రామ పట్టాభిషేక కార్యక్రమాన్ని రామారెడ్డి గ్రామంలోని ఉభయ ఆలయాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం తర్వాత రోజు అనగా శ్రీరామనవమి తదుపరి రోజు శ్రీరాముడు పట్టాభిషిక్తుడైన కార్యక్రమం ఘనంగా వేద పండితుల మంత్రోచ్చారణ లతో అంగరంగ వైభవంగా స్వామివారి పట్టాభిషేకాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుశానోళ్ల రమేష్, సెక్రటరీ రాజేందర్, కోశాధికారి సొడం నవీన్, ముఖ్య అతిథులుగా సర్పంచ్ బండి ప్రవీణ్, ఉపసర్పంచ్ నవీన్, ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, అదేవిధంగా స్వచ్ఛంద సేవకులు మహిపాల్, ఎర్రోళ్ల రాజు, ఇసాయిపేట బైరయ్య, కుమ్మరి భాస్కర్, బండ్ల బాలేష్, సుంకోజి గంగాధర్, కాసర్ల స్వామి, ఇతరత్రా సభ్యులు, ఆలయ సేవకులు, వేద పండితులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

## భక్తి పారవశ్యంలో బీఆర్ఎస్ నాయకులు

**కామారెడ్డి, రూరల్ మార్చి 28 (ప్రజా జ్యోతి):**
భక్తి, ఆధ్యాత్మికత, సాంప్రదాయ విలువల సమ్మేళనంగా నిలిచిన చిన్న జీయర్ స్వామి అచ్చంపేట ఉమామహేశ్వరం ముంచింతల్ మహాయాత్రలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. అచ్చంపేట, నాగర్ కర్నూల్ ప్రాంతాల్లో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ యాత్రలో భాగంగా పలు ధార్మిక కార్యక్రమాలు, హోమాలు, ప్రత్యేక పూజలు, ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి.
ఈ యాత్రలో కామారెడ్డి ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సమూహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గూడెం బాలరాజు, కామారెడ్డి మండలానికి చెందిన పలువురు సర్పంచులు, క్యాసంపల్లి సర్పంచ్ అడపా శ్యామ్, కోటలపల్లి సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్, పాత హనుమాన్లు అంజల్ రెడ్డి ఇతర గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై యాత్రను ఘనవిజయంగా నిలిపారు. యాత్ర సందర్భంగా చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న నాయకులు రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి, సామాజిక ఐక్యత కోసం ప్రార్థనలు చేశారు. భక్తి మార్గంలో నడుస్తూ సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలని ఆకాంక్షించారు. యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక పరవశ్యంలో మునిగిపోయి, పూజా కార్యక్రమాల్లో పాల్గొని దైవానుభూతిని పొందారు. ప్రత్యేకంగా యాత్రలో నిర్వహించిన హోమాలు, వేదపారాయణాలు, భజనలు, ధార్మిక ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చిన్న జీయర్ స్వామి బోధనలు జీవితంలో ధర్మాన్ని ఆచరించే విధానాన్ని తెలియజేస్తూ, భక్తుల్లో కొత్త చైతన్యాన్ని నింపాయి. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు స్వామివారి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సంకల్పం వ్యక్తం చేశారు. యాత్ర అనంతరం తిరుగు ప్రయాణంలో నాయకులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ మహాయాత్ర తమకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రశాంతతను, మానసిక



ఉల్లాసాన్ని కలిగించిందని పేర్కొన్నారు. భక్తి, సేవ, సామాజిక బాధ్యతల పట్ల తమ నిబద్ధతను మరింత బలపరిచిందని తెలిపారు.
ఈ సందర్భంగా కొట్టూరి జగదీశ్వర్ మాట్లాడుతూ, చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ముంచింతల్ యాత్ర దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తూ ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి యాత్రల్లో పాల్గొని ధార్మిక విలువలను ఆచరించాలని సూచించారు. సమాజంలో నైతిక విలువలు, ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అదేవిధంగా, పాల్గొన్న ప్రజాప్రతినిధులు యాత్ర నిర్వహణలో భాగమైన నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులకు అందించిన సౌకర్యాలు, నిర్వహణ విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరుకున్నారు. మొత్తంగా ఈ మహాయాత్ర కామారెడ్డి జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించడమే కాకుండా సమాజంలో ఐక్యత, భక్తి భావనలను మరింత బలపరిచిన కార్యక్రమంగా నిలిచింది.



## గాంధారిలో తై బజార్ వేలంలో భారీ ధర




**గాంధారి, మార్చి 28 (ప్రజాజ్యోతి)**
గాంధారి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మమ్మాయి రేణుక-సంజీవ్ యాదవ్ అధ్యక్షతన తై బజార్, దాఖల చిట్టి వేలాలు నిర్వహించరు . వేలంపాటలో తై బజార్‌ను గడ మురళి రూ. 9.10 లక్షలకు దక్కించుకోగా, దాఖల చిట్టిని వాడే శ్రీధర్ రూ. 4.32 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, వార్డు సభ్యులు సంజీవ్, అశోక్, రవి, శివాజీ, సాయులు, నితిన్, రమేష్ పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు .

## హెల్త్ క్యాంప్ నిర్వహణ





**రామారెడ్డి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో శనివారం మల్లారెడ్డి నారాయణ మెగా హెల్త్ క్యాంపు స్వచ్ఛందంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉపసర్పంచ్ నవీన్, పాలకవర్గం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రోగులకు వైద్య పరీక్షలు చేసి వారికి తగిన అన్ని రకాల జబ్బులకు మందులను, ట్యాబ్లెట్లను, ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా షుగర్, బీపీ, టెస్టులు ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌరారంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**గాంధారి, మార్చి 28 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో ఉన్న అతి పురాతన, విశిష్టమైన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించరు . ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఆలయానికి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న స్వామివారి రాథోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ఉత్సాహంగా భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తానాజీ రావు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఉగ్రవాయి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

**కామారెడ్డిరూరల్, మార్చి 28 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను పంపిణీ చేస్తూ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో సానుభూతి, సేవా భావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా వివిధ కారణాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కింద మొత్తం మూడు చెక్కులను అందజేశారు. అందులో భాగంగా ఒక లబ్ధిదారుడికి ?44,000, మరొకరికి ?27,000, ఇంకొకరికి ?21,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సహాయం అందుకోవడంతో లబ్ధిదారులు ఉపశమనం పొందారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల కష్టకాలంలో అండగా నిలుస్తుందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక కుటుంబాలకు తక్షణ సహాయం అందుతోందని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంపై



సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు.మొత్తంగా ఈ కార్యక్రమం ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచిన సందర్భంగా నిలిచింది.

# ఇస్రోజీవాడిలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

## సర్పంచ్ చిందం మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహణ

**కామారెడ్డి రూరల్, మార్చి 28 (ప్రజా జ్యోతి):**
శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని అపూర్వ భక్తి, ఆధ్యాత్మిక ఉత్సాహం, గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ శోభతో కళకళలాడుతూ భక్తి పరవశంలో మునిగిపోయింది.పండుగకు ముందు నుంచే గ్రామ యువకులు, పెద్దలు కలిసి గ్రామాన్ని శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టి, హనుమాన్ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో, రంగురంగుల అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. ఆలయ ప్రాంగణం ప్రత్యేకంగా అలంకరించబడటంతో భక్తులను ఆకర్షించింది. పండుగ రోజున తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి శ్రీరామునికి తమ భక్తిని చాటుకున్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. మంగళవాయిద్యాల నడుమ, మహిళల మంగళహారతులతో, భక్తి గీతాల ఆలాపనతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక మాధుర్యంతో మారుమోగాయి. భక్తులు "జై శ్రీరామ్" నినాదాలతో కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని నింపారు.ఈ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి తన వంతు సహకారం అందించారు. ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. అదేవిధంగా విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని సంస్థల సభ్యులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఘనంగా తీర్చిదిద్దారు. హిందూ వాహిని అధ్యక్షుడు చెన్నాల అనిల్ కుమార్, వంగల విశ్వం, గండ్ల శ్రీనివాస్, మహిపాల్, శ్రీకాంత్ తదితరులు తమ సేవలను అందించారు. సాయంత్రం వేళ నిర్వహించిన పల్లకి సేవ ఈ మహోత్సవానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యుత్ దీపాల కాంతుల్లో, మేళతాళాల నడుమ శ్రీరాముల వారి విగ్రహాన్ని పల్లకిలో గ్రామమంతా ఊరేగింపుగా తీసుకెళ్లగా,



గ్రామ వీధులు పండుగ వాతావరణంతో నిండిపోయాయి. యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, చిన్నారులు ఆనందంగా పాల్గొంటూ ఊరేగింపును మరింత శోభాయమానంగా తీర్చిదిద్దారు. అనంతరం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించి, రుచికరమైన ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ తమ సేవాభావాన్ని చాటుకున్నారు. అన్నదానం కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, భక్తులందరికీ సౌకర్యాలు కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యువత చురుకుగా పాల్గొనడం గ్రామ అభివృద్ధికి మంచి సూచిక అని తెలిపారు.భక్తి, ఆనందం, ఐక్యత, సేవా భావాలకు ప్రతీకగా నిలిచిన ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఇస్రోజీవాడి గ్రామంలో అత్యంత ఘనంగా, స్మరణీయంగా ముగిసింది. గ్రామ ప్రజల సమిష్టి కృషి, అంకితభావం ఈ వేడుకలను మరింత ప్రత్యేకంగా నిలబెట్టాయి.

# గాంధారిలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన తహసీల్దార్ రేణుక చౌహాన్

**గాంధారి, మార్చి 28 (ప్రజాజ్యోతి)**

స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు గాంధారి మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను తహసీల్దార్ రేణుక చౌహాన్ శనివారం పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పథకాల ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, నేరల్ జీపీఓ సిద్దయ్య, నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బస్సీ బంతియా, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# శాబ్దిపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**కామారెడ్డి, మార్చి 28 (ప్రజా జ్యోతి):**
శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, ప్రతి వీధి భక్తి సంద్రంలా కళకళలాడింది. ఆలయ ప్రాంగణాన్ని పూలతో, రంగురంగుల లైట్లతో అలంకరించి ఆధ్యాత్మిక కాంతిని ప్రసరింపజేశారు.ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవాయిద్యాల నాదంలో, హారతుల మధ్య, భక్తుల "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఈ దృశ్యం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది.ఈ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, ఉపసర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రముఖులు, పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సేవలను సమర్పించారు. భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీరామచంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కోరికలను నెరవేర్చుకోవాలని ప్రార్థించారు.కళ్యాణ కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు రుచికరమైన ప్రసాదం వడ్డించగా, గ్రామ యువకులు, సేవా భావం కలిగిన వ్యక్తులు స్వచ్ఛందంగా సేవలందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదానం కార్యక్రమం సాఫీగా కొనసాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత కూడా భక్తి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం హర్షణీయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో ఈ మహోత్సవం విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.మొత్తంగా శాబ్దిపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి, ఐక్యత, ఆనందానికి ప్రతీకగా నిలిచింది.

### ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన విజయ్ కుమార్‌కు ఘన సన్మానం

**గాంధారి, మార్చి 28(ప్రజాజ్యోతి )**
రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ 2026-2027 ఎన్నికల్లో గాంధారి మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ విజయ్ కుమార్ పెద్దబూరి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గాంధారిలో ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు.మాజీ పి.ఏ.సి.ఎస్ చైర్మన్ పెద్దబూరి సాయికుమార్ ఆధ్వర్యంలో సంపత్ గౌడ్ మార్కల్, డాక్టర్ లింగారెడ్డి, శివకుమార్, ఎం.డి. హైమద్, కవిన్, భూమ లింగం, రస రాజు, పద్మాజీవాడి వీడిసి, యాదుల్ తదితరులు కలిసి విజయ్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలో సేవాభావంతో ముందుకు సాగుతున్న ఆయన బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.



# శ్రీ రామస్వామి ఆలయంలో గజస్తంభాల ప్రతిష్టాపన

### -మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు

**సదాశివనగర్, మార్చి 28 (ప్రజాజ్యోతి):**



కామారెడ్డి మండలం ధర్మరావుపేట్ గ్రామంలో శ్రీ రామస్వామి ఆలయంలో గజస్తంభాల ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణంలో అంబరాన్ని అంటింది. మూడు రోజులపాటు కొనసాగుతున్న ఈ ఉత్సవాలు గ్రామ ప్రజల భక్తి, ఐక్యత, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.ప్రతిష్టాపన కార్యక్రమం రోజున తెల్లవారుజామునే అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి గజస్తంభాలను ప్రతిష్టించారు. ఆలయం ప్రాంగణం పూలతో, తోరణాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించబడగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దర్శనం పొందారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊమర్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు.ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవతలకు బోనాల పండుగను కూడా అత్యంత ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బోనాల డప్పుల నాదం మధ్య ఊరేగింపుగా గ్రామ వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువత డప్పులు వాయిస్తూ, భక్తిగీతాలు ఆలపిస్తూ, నృత్యాలతో ఉత్సవాలకు మరింత రంగు తెచ్చారు. ఈ బోనాల ఊరేగింపులో గ్రామ ప్రజలు ఏకమై పాల్గొనడం ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.మూడు రోజులపాటు జరుగుతున్న ఈ మహోత్సవాల్లో వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అన్నదాన కార్యక్రమాలు, భజనలు, హరికథలు, ప్రత్యేక పూజలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. గ్రామానికి చెందినవారితో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలి వచ్చి ఉత్సవాల్లో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఊమర్ మాట్లాడుతూ, గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందని, పరస్పర ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సుఖశాంతుల కోసం స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో గ్రామ యువత, మహిళలు, పెద్దలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు.మొత్తంగా ధర్మరావుపేట గ్రామంలో నిర్వహించిన గజస్తంభాల ప్రతిష్టాపన మహోత్సవం భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచి గ్రామ ప్రజలకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది. ఈ ఉత్సవాలు గ్రామ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచేలా విజయవంతంగా కొనసాగుతున్నాయి.

# ఆశా వర్కర్ల అసెంబ్లీ ముట్టడి ప్రయత్నాన్ని ముందస్తు అరెస్టులు







**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి)**

ఇందల్వాయి మండల కేంద్రంలో గ్రామాల ఆశా వర్కర్లుగా పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు తమ సమస్యలను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్తున్న సమయంలో వారిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం అన్యాయమని వారు విమర్శించారు. ఎండ అనక వాన లెక్కచేయకుండా తగిన విశ్రాంతి లేకుండా. మంచినీరు సరైన విధంగా అందకపోయినా ప్రజల ఆరోగ్య రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్నామని ఆశ వర్కర్లు తెలిపారు. అయితే తమ సేవలను ప్రభుత్వం గుర్తించడంలో నిర్లక్ష్యం చూపుతోందని వారు ఆరోపించారు. మేము తగిన వేతనం ఏమని అడిగాం అంతే 18000. ఉద్యోగ భద్రత కల్పించమన్నాం. మాపై సవితి ప్రేమను చూపిస్తూ మమ్మల్ని వాడుకుంటున్న ప్రభుత్వం ఇకనైనా మమ్మల్ని గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం మా సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేసిందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న మా ఊసే ఎత్తకపోవడం చాలా విడ్డూరమని ఆశ వర్కర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. మేము అడిగింది ఏందయ్యా ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల పనికి తగిన గౌరవ వేతనం అందకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఎదుర్కొంటున్నామని ఆశలు వారి యొక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం తమపై కనికరం చూపి సమస్యలు పరిష్కరించాలని తగిన వేతనం గుర్తింపు సంక్షేమ చర్యలు కల్పించాలని ఇందల్వాయి మండల ఆశా వర్కర్ల కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు

# వ్యభిచార గృహాలపై సీసీఎస్ మెరుపు దాడులు

### -నాలుగో టౌన్ పరిధిలో నలుగురు పట్టివేత
### - నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 28 (ప్రజా జ్యోతి)**

నగరంలో అక్రమ కార్యకలాపాలపై కట్టడి చర్యల్లో భాగంగా పోలీసు శాఖ చర్యలు ముమ్మరం చేసింది. పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు సి సి ఎస్ బృందం గాయత్రి నగర్ ప్రాంతంలో వ్యభిచార గృహాలపై మెరుపు దాడులు నిర్వహించింది.సిసిఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ వాలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడుల్లో ఇద్దరు విటులు, ఇద్దరు విటురాళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఐదు మొబైల్ ఫోన్లు, రూ. 5,690 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.నగరంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని పోలీసు అధికారులు సూచించారు.





## పేకాట స్థావరంపై సిసిఎస్ మెరుపు దాడి

### ఎనిమిది మంది అదుపులోకి -- నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం



**నిజామాబాద్ రూరల్: మార్చి, 28 (ప్రజా జ్యోతి)**

నగరంలో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు సిసిఎస్ బృందం సారంగాపూర్ ప్రాంతంలో పేకాట స్థావరంపై మెరుపు దాడి నిర్వహించింది. సిసిఎస్ ఏసీపీ మస్తాన్ వలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో ఎనిమిది మంది పేకాట రాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 5,300 నగదు, 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వ్యక్తులను తదుపరి విచారణ నిమిత్తం ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.నగరంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

### మునిపల్లి శివారులో ఘటన
### వివరాలు తెలిసినవారు సమాచారం ఇవ్వాలి



**నిజామాబాద్ రూరల్: మార్చి, 28 (ప్రజా జ్యోతి)**

జక్రంపల్లి మండలంలోని మునిపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి--63పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న మార్గంలో గుర్తుతెలియని వాహనం ఓ వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు సుమారు 50 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండి, తెల్లని మాసిన షర్ట్, నల్లని ప్యాంట్ ధరించి ఉన్నట్లు ఎస్సై తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భద్రపరిచారు.మృతుని వివరాలు తెలిసిన వారు 8712659853, 8712659742 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## వార్డు సభ్యుల శిక్షణ మొదటి విడత ముగింపు

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 28 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుల కోసం నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మొదటి విడత విజయవంతంగా ముగిసింది. ఈ విడతలో మొత్తం 88 మంది వార్డు సభ్యులు శిక్షణ పొందారు.

శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో కే. మనోహర్ రెడ్డి, ఎంపీవో తారాచంద్ నాయక్ పాల్గొని శిక్షణ పూర్తిచేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... శిక్షణ ద్వారా వార్డు సభ్యులు గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకుని సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. రెండో విడత శిక్షణ కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.మండలంలోని మిగతా వార్డు సభ్యులు తప్పకుండా సమయానికి హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

